అమ్మవారి ప్రాణప్రతిష్ఠ

ముురాద్‌మహల్‌లో శ్రీ మాణికేశ్వరి చండీ కల్యాణ్ అమ్మవారి ఆలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు శాంతిదేవి పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు విక్కీ, ఠాకూర్, రంజిత్‌సింగ్, మంగేశ్, శివరాణి తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, ఫిబ్రవరి 23

ప్రజలకు ఎల్లవేళ లా అందుబాటులో ఉంటా

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, ఫిబ్రవరి 23: అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డా బస్తీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను శుక్రవారం ఉదయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య తలెత్తుతుందని, స్పీడ్ బ్రేకర్లు, సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెండింగ్‌లోని ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బస్తీలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, మహేశ్‌కుమార్, బబ్లూ సింగ్, బబ్బి, శ్రీకాంత్‌యాదవ్, అంటోని, శ్రీకాంత్‌ముదిరాజ్, బి. కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నింబోలిఅడ్డాలో సమస్యలను తెలుసుకుంటున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మహిళ లకు ప్రత్యేక గదులు నిర్మించాలి

అబిడ్స్, ఫిబ్రవరి 23 : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ దర్శనానికి వచ్చి కోనేరులో స్నానం చేసే మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ సీనియర్ ప్రధాన కార్యదర్శి పొల్కం శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించి ప్రమాణ స్వీకారం నాటి ఫొటోను అంద జేశారు. యాదాద్రి కోనేరులో స్నానం చేసే మహిళా భక్తుల సౌకర్యార్థం గదులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరగా ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రమాణ స్వీకారం నాటి ఫొటోను అందజేస్తున్న శ్రీనివాస్ తదితరులు

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన శ్రీనివాస్

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన అజ్మతుల్లాను టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ ప్రధాన కార్యదర్శి పొల్కం శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం శంకర్, పొల్కం వినయ్‌రాజ్, గంగాపురం దశరథ్, మునిగాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

27న మెలోడీ ఆఫ్ మ్యూజిక్ అవార్డులు ప్రదానం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 23 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ–సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27న మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో గానకోకిల సుశీల జన్మదినాన్ని పురస్కరించుకొని మెలోడీ ఆఫ్ ది మ్యూజిక్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీల్‌వెల్ సీఎండీ బండారు సుబ్బారావు, శృతిలయ చైర్మన్ బొక్క భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంటేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ మంత్రి సీతక్క విచ్చేసి అవార్డులను బహూకరిస్తారని పేర్కొన్నారు. అనంతరం సంగీత విభావరి కార్యక్రమాన్ని గాయని ఆమని బృందంచే నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

కాచిగూడ, ఫిబ్రవరి 23 : అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేసిన అక్రమాలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని తెలంగాణ అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. రమేశ్‌బాబు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాచిగూడ తుల్జాభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు రాష్ట్రాల కోర్టుల్లో అగ్రిగోల్డ్ సంస్థపై కేసులు నడుస్తున్నప్పటికీ కంపెనీ యాజమాన్యం బినామీ ఆస్తులతో పాటు ఇతర ఆస్తులను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం త్వరితగతిన అన్ని రాష్ట్రాల బాధితులకు డబ్బులు ఇప్పించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బాల్‌రాజు, జయరాంరెడ్డి, ఎ. శ్రీనివాస్, రాధమ్మ, గౌరీశ్వర్, డి. శ్రీనివాస్, సత్తిరెడ్డి, శంకర్, పార్వతి, యాదగిరి, కె.వి. రాజు పాల్గొన్నారు.

010 పద్దు ద్వారా పెన్షన్ చెల్లించాలి

పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అయోధ్యరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దేవేందర్ తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 : తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం ఆధ్యక్షుడు కొక్కుల దేవేందర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యోగులు, పెన్షనర్లకు ట్రెజరీ నుంచి 010 పద్దు ద్వారా జీతాలు, పెన్షన్లు చెల్లించాలని శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పీఆర్ఓ అయోధ్యరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం సాలరీ గ్రాంట్ జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారని తెలిపారు. సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్ఓ హామీ ఇచ్చారని తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి సోమ శివయ్య, కోశాధికారి దాచెపల్లి బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

పారిశుధ్యంపై సిబ్బందికి అవగాహన

ముషీరాబాద్, ఫిబ్రవరి 23: పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడంపై జీహెచ్ఎంసీ సర్కిల్–15 అధికారులు శుక్రవారం పారిశుధ్య, యూసీడీ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్–15 డిప్యూటీ కమిషన్ ఖాదర్ మొయినుద్దీన్ పాల్గొని ప్రసంగించారు. బస్తీలు, కాలనీల్లో పక్కాగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎం. సుప్రియా నవీన్‌గౌడ్, రవిచారి, పావని వినయ్‌కుమార్, యూసీడీ ప్రాజెక్టు ఆఫీసర్ సుధాకర్, ఏఎంహెచ్ఓ మైత్రేయి, డీసీటీఓ శంకర్, రాంకీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొయినుద్దీన్

అలరించిన గాత్ర కచేరి

ఆనంద మహతీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గురు వందనం పేరిట నిర్వహించిన వీణావాదన, గాత్ర కచేరి అలరించింది. ఆనంద రాజ్యలక్ష్మి శిష్య బృందం అన్నమయ్య, త్యాగయ్య కీర్తనలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో కస్టమ్స్ విభాగం విశ్రాంత అధికారి ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులను సత్కరించారు. - ముషీరాబాద్, ఫిబ్రవరి 23

సాంస్కృతిక రంగాల్లో రాణించాలి

భరతనాట్య ప్రదర్శనలో పాల్గొన్న బాలికలు

కాచిగూడ, ఫిబ్రవరి 23 : విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక రంగాల్లో రాణించాలని ప్రముఖ కవి, రచయిత, సాహితీవేత్త శ్రీ సుధామ అన్నారు. నారాయణగూడలోని ఆంధ్ర బాలానంద సంఘం 84వ వార్షికోత్సవాలు గురువారం రాత్రి రవీంద్రభారతిలో నిర్వహించారు. ఆంధ్ర బాలానందం ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలు భరతనాట్యం, కూచిపూడి, లలిత సంగీతం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీనటులు, దర్శక నిర్మాత ప్రదీప్, ప్రముఖ గాయకులు డాక్టర్ బంటి, ఎస్‌బీహెచ్ విశ్రాంత చీఫ్ మేనేజర్ రాజేశ్వరి, బాలానంద సంఘం అధ్యక్షురాలు జె.వి. కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 23 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని గౌలిపుర కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి అన్నారు.శుక్రవారం కృష్ణారెడ్డినగర్ బస్తీలో నూతన కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మున్సిపల్ శాఖ మంజూరు చేసిన రూ.18లక్షల నిధులతో కొత్త కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.సాధ్యమైనంత త్వరలో నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సురేశ్, ప్రకాశ్,విజయ్ కుమార్, సోని, సంగీత, స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

ఛత్రినాక ఏసీపీగా బాధ్యతలను చేపట్టిన సందర్భంగా సీహెచ్ చంద్రశేఖర్‌ను శుక్రవారం భాగ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కానుగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సుంకరి వేణు, ప్రధాన కార్యదర్శి కె.మహేశ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఏసీపీని సన్మానించారు.

- చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 23

వాటర్‌వర్క్స్ పనుల పరిశీలన

అంబర్‌పేట, ఫిబ్రవరి 23 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న వాటర్‌వర్క్స్ పనులను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి శుక్రవారం పరిశీలించారు. డివిజన్‌లోని శ్రీనివాసనగర్ కాలనీ, భరత్‌నగర్, మహంకాళి టెంపుల్, శాంతినగర్, సాయిమధురానగర్ తదితర కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

లాస్య నందిత మృతి బాధాకరం

అబిడ్స్, ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గాంధీ పథం సభ్యులు ఆమె నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ చింతల చెరువు గెర్షోమ్ నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు.



లాస్యనందిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కవాడిగూడ / చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో అశోక్‌నగర్‌లో ఆమె ఇంటి వద్ద విషాద ఛాయలు అలముకున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకుల, అభిమానులు అశోక్‌నగర్‌లోని ఆమె నివాసం వద్దకు చెరుకుని ప్రమాదానికి గల కారణాలు అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. తండ్రి దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురుగానే కాకుండా కవాడిగూడ కార్పొరేటర్‌గా గెలిచి ప్రజలకు విశిష్ట సేవలందించారు. సంవత్సరం క్రితం ఎమ్మెల్యే సాయన్న మృతి చెందినప్పుడు అశోక్‌నగర్‌లో ఉన్న నివాసం వద్ద నుంచే అంత్యక్రియల కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే చదువుకోవాలి

డైరీ ఆవిష్కరిస్తున్న కోదండరామ్, అధ్యాపకులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 23 : ప్రభుత్వ కళాశాలల్లోనే చదువుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు పాఫ్రెసర్ కోదండరామ్ అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన తెలంగాణ గవర్నమెంట్ కాలేజెస్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో.. గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.ఎన్.గోపి, జనరల్ సెక్రటరీ కె.సురేందర్ రెడ్డి, డా. రాజారామ్, విద్యాసాగర్, పావని పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 : గాంధీనగర్‌లోని అభ్యుదయ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం తుఫాన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తనయుడు రాహుల్ కోవ, సామాజిక వేత్త సత్యం దోనేటి పాల్గొని ఇద్దరికి రూ. పదివేలు అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డి.బాలకృష్ణ, ప్రిన్సిపాల్ శైలజ, చిలుకూరి లలిత, శ్రీనివాస్, శ్రీనివాస్, నూరి రమేశ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లించండి

అబిడ్స్, ఫిబ్రవరి 23 : ఆస్తిపన్నును అపరాధ రుసుం లేకుండా చెల్లించాలని జీహెచ్ఎంసీ 14– సర్కిల్ డీసీ విద్యాధర్ విజ్ఞప్తి చేశారు. పన్ను బకాయి పడిన వారికి నోటీసులు జారీ చేశామని, స్పందించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సర్కిల్ కార్యాలయం పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ భవనాలు ఉండటంతో ఆస్తి పన్ను పొందేందుకుగాను సంబంధిత అధికారులకు నోటీసులను ఇస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

కవాడిగూడ, ఫిబ్రవరి 23 : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గాంధీనగర్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఇన్‌స్పెక్టన్ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెందిన కే నర్సింగ్‌రావు(60) భార్య 22 ఏండ్ల క్రితం చనిపోయింది. దీంతో మనస్థాపం చెందిన అతడు శుక్రవారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు సాయికుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి పడి పాస్టర్ మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 23 : రైలు ఎక్కుతుండగా కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. నంద్యాలకు చెందిన జాన్ క్రీస్తుదాస్ (61) పాస్టర్. సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం– 3లో కదులుతున్న ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా.. ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

'తెలుగు వెలుగులు' పురస్కారాలు ప్రదానం

మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్‌జోన్, చైతన్య ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో రచయిత బాలాంత్రపు వెంకట రమణ, వ్యంగ్య చిత్రకారులు సరసి, గాయని శివాని సరస్వతులకు 'తెలుగు వెలుగులు' పురస్కారాలు ప్రదానం చేశారు. కవి, రచయిత పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, జేఏసీ అలుమ్ని క్లబ్ జాతీయ ఉపాధ్యక్షుడు వినయ్ మెహతా, ఆకాశవాణి సంచాలకులు ఉదయ్ శంకర్, యోగా గురువులు జగన్ గురూజీ, రచయితలు ఉత్తేజ్, చొక్కాపు వెంకటరమణ, దాసరి వెంకటరమణ పాల్గొన్నారు.

- తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 23

అశోక్‌నగర్ కల్చరల్, వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవనం ఆవరణలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిధులతో రూ.6.50 లక్షలతో ఏర్పాటు చేస్తున్న నూతన బోర్‌వెల్ పనులను గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావని ప్రారంభించారు. - చిక్కడపల్లి, ఫిబ్రవరి 23

సంత్ గాడ్గేబాబాకు నివాళి..

సంత్ గాడ్గేబా బా మహారాజ్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌ తంరావు అన్నారు. గాడ్గేబాబా జయంతిని శుక్రవారం బర్కత్‌పుర చమాన్‌లో నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమ, రమేశ్‌యాదవ్, సూర్యప్రకాశ్‌సింగ్, కృష్ణకుమార్, సుభాష్‌పటేల్, క్షీర్‌సాగర్, శ్రీనివాస్, కిశోర్, భీంరాజ్, రామకృష్ణ, రవియాదవ్, సాయికుమార్ పాల్గొన్నారు. - కాచిగూడ,ఫిబ్రవరి 23

టీచర్ పోస్టుల భర్తీలో ఆప్షన్ పద్ధతి పాటించాలి

ముషీరాబాద్, ఫిబ్రవరి 23 : గురుకుల పాఠశాలల టీచర్ పోస్టులను భర్తీ చేయడంలో ఆప్షన్ పద్ధతి పాటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విద్యానగర్‌లో యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాక్‌లాగ్ పోస్టులు లేకుండా మెరిట్ ప్రాతిపాదికన అన్ని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీగురుకుల పాఠశాలల్లో 12 వేల అధ్యాపక పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షల ఫలితాలు విడుదల చేశారని వీటిలో పలు పోస్టుల కోసం ఒక్కో అభ్యర్థి మూడు లేక నాలుగు కేటగిరీలకు అర్హత సాధించారని అన్నారు. దీంతో ఏదో ఒక పోస్టును ఎంపిక చేసుకొని ఉంటే మిగతా పోస్టులు మిగిలిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులకు ఆప్షన్ విధానం ఇచ్చి, మిగతా పోస్టులను మెరిట్ ప్రాతిపదికన భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నీల వెంకటేశ్, గుజ్జ కృష్ణ, సుధాకర్, నందగోపాల్, అనంతయ్య, రామలింగం, మధుసూదన్, సుజాత, లావణ్య, దీపిక, హస్మ పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

ఎస్ఐఆర్‌సీ కార్యవర్గం ఏకగ్రీవం

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రం మేనేజింగ్ కమిటీ సమావేశంలో నూతన ఆఫీస్ బేరర్లను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం చైర్మన్‌గా పొనగోటి రవిశంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా చిన్న సీతారామిరెడ్డి, కార్యదర్శిగా గిర్దారిలాల్ తోస్నివాల్, కోశాధికారిగా ఉప్పలపాటి శరణ్ కుమార్, కో చైర్మన్‌గా దీపక్ లడ్డా 2024–24సంవత్సరానికి గాను ఎన్నికైనారు. ఈ సమావేశానికి రామారావు కారుమంచి, సతీశ్‌కుమార్ మైలవరపు, దయానివాస్ శర్మ, శ్రీధర్ ముప్పాల, చెంగల్‌రెడ్డి, సునీల్ మండవ, ఐసీఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు.

- తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 23

హక్కులను కాపాడే విధంగా కులగణన ఉండాలి

కాచిగూడ, ఫిబ్రవరి 23: కులగణన తీర్మానం ప్రభుత్వం అసెంబ్లీలో చేయడంపై జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. జాతీయ బీసీదళ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలో సామాజిక ఆర్థిక కుల సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యక్తుల హక్కులను కాపాడే విధంగా కులగణన ఉండి, సామాజిక సంక్షేమం కోసమే ఉపయోగించాలని సూచించారు. సర్వేపై కార్యాచరణ, విధివిధానాలపై మేధావులు, న్యాయవాదుల సలహాలను ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. బీసీదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేంద్రబాబు, మేధావుల ఫోరం కన్వీనర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

షబ్బే ఈ బరాత్‌కు ఏర్పాట్లు

25 న జరిగే ముస్లింల షబ్బే ఈ బరాత్(జగ్‌నికీ రాత్)ను పురస్కరించుకొని ఖాద్రిబాగ్ లోని ముస్లిం గ్రేవ్‌యార్డులో టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ జీహెచ్ఎంసీ ఈఈ పేర్రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, ఎలక్ట్రిసిటీ ఈఈ సౌమ్యలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. గ్రేవ్‌యార్డులో పిచ్చిమొక్కలు కట్ చేయించారు. విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయించారు. నాయకులు ఖలీల్, షకీల్, అజ్మత్, ఎండీ రహీం, నవాబ్, రఘు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, ఫిబ్రవరి 23

వైభవంగా రాజశ్యామల వార్షికోత్సవం

కవాడిగూడ, ఫిబ్రవరి 23: కామాఖ్య మృత శోధన సంస్థ నేతృత్వంలో ఎన్టీఆర్ స్టేడియంలో రాజశ్యామల అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. వాసవి సేవా సమితి రాంనగర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం గాంధీనగర్, ఆర్యవైశ్య సంఘం చిక్కడపల్లి, వాసవి సేవా కేంద్రం హైదరాబాద్, వాసవి క్లబ్ సంస్థల సౌజన్యంతో రాజశ్యామల అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వేణు శ్యామ ఆధ్వర్యంలో పంచశత రాజశ్యామల హోమం, శివపార్వతులు కల్యాణం, వందలాది మంది భక్తులతో లలిత సహస్రనామ పారాయణం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించినట్లు నిర్వాహకులు కసన గట్టు రాజశేఖర్ గుప్త, వాడకట్టు రాజుగుప్త, ఆమ్‌రాది నాగరాజు, అనంతుల ఆంజనేయులు, నీతి సత్యనారాయణ తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు